క్లుప్తంగా

పొగాకు సాగు తగ్గించాలి



నానో యూరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దర్శి: రైతులు పొగాకు సాగు తగ్గించాలని మండల వ్యవసాయాధికారి తిరుమలరావు అన్నారు. మండలంలోని పోలవరం, శంకరాపురం, నూజిల్లపల్లి, నాయుడుపాలెం, మారెళ్ల, పసుపుగల్లు, పులిపాడు గ్రామాల్లో మండల స్థాయి అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో యూరియా ఔట్రీచ్ (చేరవేయు) కార్యక్రమం, పొగాకు (నల్ల బర్లీ) వాడకం తగ్గించుటపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో ఎరువులు అలవాటు చేసుకోవాలని సూచించారు. పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగభాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలని, భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులు వాడాలని చెప్పారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను వాడుకోవాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను తప్పక పాటిస్తూ ఎరువులకు పెట్టే ఖర్చును తగ్గించుకొని నికర ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. జీవన ఎరువులు వాడుకొని పర్యావరణాన్ని రక్షించి నేల ఆరోగ్యాన్ని పరీక్షించాలని కోరారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ అబ్దుల్, సచివాలయాల సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గండిచెరువు లీకులు పూడ్చేందుకు చర్యలు



లీకులు పూడ్చేందుకు అడ్డుపెడుతున్న ఇసుక బస్తాలు

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం గండి చెరువుకు ఏర్పడిన లీకులను పూడ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గండి చెరువుకు భారీగా వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో చెరువు అడుగు భాగంలో లీకులు ఏర్పడి చెరువు కట్టకే ప్రమాదం ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఇరిగేషన్ అధికారులు స్పందించారు. దీంతో అసిస్టెంట్ ఇంజినీరు వెంకట రామిరెడ్డి నాలుగు ట్రాక్టర్ల ఇసుకను వెయ్యి పాలథిన్ బ్యాగుల్లో నింపి లీకవుతున్న ప్రాంతానికి తరలించి కట్టకు కూర్పించినట్లు తెలిపారు. మరికొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో ఇసుకను తెప్పించి చెరువుకు పడ్డ లీకేజీలను నిలువరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

ఏచూరి సేవలు మరువలేనివి

దర్శి: ఉన్నతస్థాయి కుటుంబంలో పుట్టి జీవితాంతం పేద, కార్మిక వర్గాల కోసం సమ సమాజ స్థాపన కోసం సీతారాం ఏచూరి జీవిత కాలం పోరాడారని సీపీఎం జిల్లా కమిటీ నాయకుడు తాండవ రంగారావు అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ 1970 నుంచి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉంటూ ఎమర్జెన్సీ తర్వాత జేఎన్‌యూకి చాన్సలర్‌గా ఉన్న ఇందిరాగాంధీని రాజీనామా చేయించిన ఘనత సీతారాం ఏచూరిదని కొనియాడారు. సీపీఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ వ్యాసరచన పోటీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించి అమెరికా అధ్యక్షుడితోనే బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్న ఘనత సీతారాం ఏచూరిదని, జేఎన్‌యు విద్యార్థి సంఘం నాయకుడిగా, సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 11 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా కొనసాగారన్నారు. నాయకులు ఉప్పు నారాయణ, కేవీ పిచ్చయ్య, ఎం.యల్లమందా రెడ్డి, ఎస్‌కే బాషా, సీహెచ్ ఆదినారాయణ, ఎస్.రంగమ్మ, టి.పద్మ, సీహెచ్ లక్ష్మి, రాజు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, డి.రామకృష్ణారెడ్డి, కేవీకే నాయకులు రామ్మోహన్, రమణయ్య పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సైడ్ కాలువలో బ్లీచింగ్ చల్లుతున్న కార్మికులు

తాళ్లూరు: ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలని తూర్పుగంగవరం పంచాయతీ కార్యదర్శి డి.మల్లేశ్వరి అన్నారు. మంగళవారం సోమవర్పాడులో ఆమె వీధులను పరిశీలించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు సైడ్ కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. చెత్తాచెదారం చెత్త సంపద కేంద్రాలకు తరలించారు.



దొనకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



తాళ్లూరు వైఎస్సార్ సీపీ నాయకులు



కురిచేడు: కనిగిరి బయల్దేరిన రైతులు

అన్నదాత పోరుకు కదం తొక్కిన రైతు సైన్యం

- ఎమ్మెల్యే తాటిపర్తి ఆధ్వర్యంలో భారీగా తరలిన రైతులు



వైపాలెం: ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి, రైతులు, నాయకులు



వైపాలెం: రైతులకు కండువాలు కప్పి అన్నదాత పోరుకు బయల్దేరుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షాన నిలిచి వారి కోసం కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకెళ్లేందుకే అన్నదాత పోరు కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మార్కాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లే రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఏర్పాటు చేసిన కండువాలను ఆయన రైతులకు కప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జగనన్న అన్ని సమకూర్చారని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఎరువులు సకాలంలో అందచేయలేక పోతోందని విమర్శించారు. అన్నదాత పోరుకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపునకు కూటమి నాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, సూపర్ సిక్స్ పూర్తి స్థాయిలో అమలు చేశామని గ్లోబల్ ప్రచారం మొదలు పెట్టారని, ఇదిగో వచ్చేసింది 50 వేల టన్నుల యూరియా.. రైతులు వచ్చి తీసుకెళ్లండని రంకెలు వేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ కూడలి ప్రాంతం పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్దకు వెళ్లారు. అక్కడి నుంచి ర్యాలీగా వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలవేసి ఎమ్మెల్యే, రైతులు నివాళులర్పించారు. అనంతరం ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మార్కాపురం బయల్దేరి వెళ్లారు. కార్యక్రమాల్లో ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, ఆళ్ల ఆంజనేయరెడ్డి, బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీలు యేర్వ చలమారెడ్డి, వాగ్యా నాయక్, ఆయా మండలాల సమన్వయ కర్తలు ఏకుల ముసలారెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి, దోమకాళ్ల వెంకటేశ్వర్లు, సింగారెడ్డి పోలిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉడుముల అరుణమ్మ, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్.రాములు, జిల్లా కార్యదర్శి ఆర్.అరుణమ్మ, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, వివిధ విభాగాల నాయకులు కె.ఓబుల రెడ్డి, సయ్యద్ జబీవుల్లా, కె.సత్యనారాణచౌదరి, కందూరి కాశీవిశ్వనాథ్, పబ్బిశెట్టి శ్రీనివాసులు, దోగిపర్తి సంతోష్ కుమార్, గోళ్ల కృష్ణారావు, సూరె శ్రీనివాసులు, హరిబాబు నాయక్, గుమ్మా ఎల్లేష్ యాదవ్, చిట్టి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, లాలూనాయక్, దర్శనం నాగయ్య, చెవుల అంజయ్య, జి.రాజశేఖరరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, షేక్ షెక్షావలి, దూదేకుల కాశింపీరా, పి.మల్లికార్జున, దొందేటి కృష్ణారెడ్డి, కె.జానకిరఘు, ప్రసాద్, అవుల కోటిరెడ్డి, తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఆవుల రమణారెడ్డి, బాలకోటిరెడ్డి, గురువారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, సరళ, వెంగళరెడ్డి, నారాయణ రెడ్డి, కాశిరెడ్డి, సుబ్బారావు, సుబ్బారెడ్డి, జైనుద్దీన్, షేక్ బుజ్జి, అంగిరేకుల ఆదినారాయణ, శొంఠి నాగార్జున రెడ్డి, డి.వెంకటరెడ్డి, వి.ప్రసాద్, యేర్వ సహదేవుడు, మూల సత్యంరెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంగళవారం కనిగిరి ఆర్డీఓ ఆఫీస్‌లో వినతిపత్రం అందించారు. అన్నదాత పోరుకు మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమానికి హాజరైన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, ఆలోకం హరిబాబు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు కొర్రపాటి విష్ణు, నాగుళ్ల వెంకట్రావు, యామర్తి ప్రభుదాస్, షేక్ లతీఫ్(బచ్చా), రమణారెడ్డి, సర్పంచ్‌లు ముచ్చుమారి కోటేశ్వరమ్మ బ్రహ్మానందరెడ్డి, షేక్ వలి, చార్లెస్ సర్జన్, నన్నం వరలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు రావినూతల కోటేష్, బాలకోటయ్య, యత్తపు మధుసూదన్‌రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కటకంశెట్టి శ్రీనివాసరావు, పూనూరి దేవదానం, గోపు శ్రీనివాస్‌రెడ్డి, భీమినేని సుబ్బారావు, అనిల్‌రెడ్డి, కుల్లూరి అంజిరెడ్డి, సయ్యద్ లతీఫ్, అనపర్తి సుబ్బారావు, పులి బ్రహ్మారెడ్డి, పులి కృష్ణారెడ్డి, నవీన్ చౌదరి, బొజ్జ సంజీవ్‌కుమార్, నవీన్ చౌదరి ఉన్నారు.



దర్శి: కనిగిరిలో మద్దతు తెలియజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దొనకొండ (కురిచేడు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపు మేరకు అన్నదాత పోరుబాట కార్యక్రమం మంగళవారం కనిగిరిలో నిర్వహించారు. కార్యక్రమానికి దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. ముందుగా దొనకొండ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కురిచేడు: కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి కురిచేడు మండల నాయకుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో మంగళవారం భారీగా తరలి వెళ్లారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం నుంచి కొంతదూరం ర్యాలీ నిర్వహించారు. రైతులకు సరిపడా యూరియా అందించాలని, బ్లాక్ మార్కెట్ నియంత్రించి ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని నినాదాలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నిమ్మకాయల రాజయ్య, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు మేరువ సుబ్బారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ముసిరిక యోగిరెడ్డి, సర్పంచ్‌లు మాలేపాటి నాగేశ్వరరావు, మారెళ్ల రామాంజనేయులు, ఆసుపల్లి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంకె గోపాలకృష్ణ, నాయకులు పోలేబోయిన పెదపెద్దయ్య, బాలేశ్వరరావు, బొమ్మనబోయిన ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నుసుం గోవిందారెడ్డి, ఆరుద్ర, కండె గంగయ్య, పెన్నెబోయిన వెంకటేశ్వర్లు, మారెళ్ల గురవయ్య, కిలారి శరత్‌బాబు, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, అనుగొండ వెంకట నారాయణ, ఇందూరి సుబ్బారెడ్డి, కోలా సంతోష్‌కుమార్ ఉన్నారు.

దర్శి: కనిగిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎసార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఐదు మండలాల నుంచి మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కనిగిరిలో జరిగిన అన్నదాత పోరులో తమ మద్దతు తెలిపారు.

నేటి నుంచి దొనకొండలో పలు రైళ్లకు స్టాపింగ్



సాక్షి పత్రికలో ప్రచురించిన కథనం



రైల్వే బోర్డు మీటింగ్‌లో పాల్గొన్న సూర్యకుమారి (ఫైల్)



రైల్వే బోర్డు మెంబర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు (ఫైల్)

సాక్షి ఎఫెక్ట్..

దొనకొండ (కురిచేడు): నాడు కళకళ.. నేడు వెలవెల అనే శీర్షికతో గత నెల 21వ తేదీన సాక్షి దినపత్రికలో ప్రచురించిన కథనానికి రైల్వే శాఖ అధికారులు స్పందించారు. అధికారులు, నాయకులు రైల్వే జనరల్ మేనేజరు సంజయ్ కుమార్ శ్రీవాత్సవతో మాట్లాడి కురిచేడు, దొనకొండ రైల్వేస్టేషన్లలో కరోనాకు ముందు నిలిపిన రైళ్లు తిరిగి నిలిపేందు కృషి చేశారు. ఆ రైలు బళ్లు బుధవారం నుంచి నిలుపుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన 76వ జోనల్ రైల్వే మీటింగ్‌లో ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రైల్వే బోర్డు మెంబరు శిద్దా సూర్యకుమారిలు దొనకొండ, కురిచేడు రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లు ఆపాలని, ప్రయాణికులు దూర ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నారని రైల్వే జనరల్ మేనేజరు సంజయ్‌కుమార్ శ్రీ వాత్సవ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. 17225- 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను దొనకొండ, కురిచేడు స్టేషన్‌లో ఆపనున్నారు. 17211-17212 యశ్వంతపూర్-మచిలీపట్నం, 18047- 18048-షాలిమార్, వాస్కోడి గామా (అమరావతి ఎక్స్‌ప్రెస్), 18463- 18464 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లను దొనకొండ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేకంగా నిలుపదల చేస్తూ రైల్వే షెడ్యూల్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే విడుదల చేసింది. గతంలో ఇండియన్ రైల్వే బోర్డు మెంబర్ సిద్ద సూర్యకుమారికి స్థానిక బీజేపీ నాయకులు వినతిపత్రం అందిచారు. దొనకొండ మండల బీజేపీ నాయకులు రొడ్డ వెంకట్రావు, బత్తుల శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దయ్యాల వెంకటేశ్వర్లు వినతిపత్రాలు అందజేసి ఉన్నారు. కురిచేడు పరిసర ప్రాంతాల నుంచి తిరుపతికి ప్రజలు నిత్యం ప్రయాణం సాగిస్తున్నారని, గుంటూరు-తిరుపతి రైలును కురిచేడు రైల్వేస్టేషన్‌లో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని కురిచేడు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కార్ల స్టాండ్‌కు స్థలం కేటాయింపునకు కృషి



కార్ల యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: కార్‌లు నిలుపుకునేందుకు తగిన స్థలం లేక ఆ వాహనాలపై జీవనం గడుపుతున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు ప్రభుత్వ పరంగా తగిన స్థలం కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక పుల్లలచెరువు రోడ్డులోని రాళ్లవాగు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో తమ కార్లు నిలుపుకునేందుకు శుభ్రం చేసుకుంటుంటే కొంతమంది అడ్డు పడుతున్నారని ఆ కార్ల యజమానులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆయన ఆ స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ ఎటువంటి సంబంధం లేని ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా కార్ స్టాండ్ ఏర్పాటు చేసుకునేందుకు అభ్యంతరం తెలపడం సరైన పద్ధతికాదని పేర్కొన్నారు. కార్ స్టాండ్ లేకపోవడంతో దాదాపు 200 కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని, ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని కార్ల యజమానులకు ఆయన భరోసా ఇచ్చారు.

ఎలుగుబంటి దాడి క్షతగాత్రుడికి నష్టపరిహారం



యువకుడికి చెక్కు అందిస్తున్న ఫారెస్టు బీట్ ఆఫీసర్

పెద్దదోర్నాల: నల్లమల అటవీ ప్రాంతంలోని ఇష్టకామేశ్వరి ఆలయం వద్ద ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడిన చెవుల వెంకటేష్‌కు అటవీ శాఖ అధికారులు నష్టపరిహారం చెక్కును మంగళవారం అందజేశారు. అటవీశాఖ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో నెక్కంటి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మదన్ చేతుల మీదుగా 75 వేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ విషయమై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మదన్ మాట్లాఅడుతూ 2023వ సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన నెక్కంటి బీటు పరిధిలోని పెద్దవాగు సమీపంలో ఇష్టకామేశ్వరి గిరిజన గూడేనికి చెందిన చెవుల వెంకటేష్‌పై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దాడిలో తీవ్రంగా గాయపడ్డ వెంకటేష్‌ను అటవీ శాఖ, డబ్ల్యూడబ్ల్యూఎఫ్‌లు సంయుక్తంగా కలిసి 7 లక్షల రూపాయలతో హైదరాబాద్‌లో చికిత్స అందించినట్లు తెలిపారు.

ఇళ్ల మధ్య ఘర్షణ



క్షతగాత్రుడిని పరిశీలిస్తున్న ఎస్సై శివ

కురిచేడు: ఇళ్ల మధ్య రాజుకున్న పోరులో ఒకరికి గాయాలైన సంఘటన స్థానిక కోట బజారులో మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు.. భోగ్యం శ్రీనివాస్, నల్లబోతుల రామయ్యల ఇళ్లు పక్కపక్కనే ఉన్నాయి. శ్రీనివాస్ గేదెలు రెండు ఇళ్ల మధ్య ఉన్న దడిని రుద్దు తుండటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నల్లబోతుల చెన్నమ్మ, శ్రీనివాస్‌ల మధ్య వాగ్వాదం జరుగుతుండగా రామయ్య వెనుక వైపు నుంచి వచ్చి శ్రీనివాస్‌ను కర్రతో కొట్టడంతో తలకు గాయమైంది. స్థానిక ఓ ప్రైవేటు వైద్యశాలలో ప్రథమ చికిత్స చేశారు. ఎస్సై ఎం.శివ క్షతగాత్రుడిని పరిశీలించి 108లో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం తరలించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు యూటీఎఫ్ సత్కారం



సన్మానం అందుకుంటున్న ఉత్తమ ఉపాధ్యాయులు

దర్శి: రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, బి.రాజశేఖర్, విజయ్‌కుమార్, గౌరవ అతిథులుగా దర్శి ఎంఈఓలు కాకర్ల రఘురామయ్య, రమాదేవి హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగాఎనికైన మల్లికార్జున, కబీర్, గీతాదేవి, అనసూయలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీనిగ శ్రీను, రాజశేఖర్ మాట్లాడుతూ యూటీఎఫ్ హక్కుల కోసం ఉద్యమించడంతో పాటు వృత్తిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను గుర్తిస్తోందని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులు మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, గౌరవ అధ్యక్షుడు యలమందారెడ్డి, సహాధ్యక్షులు రామారావు, స్రవంతి, కోశాధికారి రామారావు, మహిళా కార్యకర్తలు అరుణ కుమారి, నరసమ్మ, ఆళ్ల భ్రమరాబదేవి, ధనలక్ష్మి, రమాదేవి, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, రామిరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం రావాలి



వద్దిపాడులో క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దొనకొండ (కురిచేడు): చంద్రబాబు అరాచకపాలన పోయి రాజన్న పాలన రావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దొనకొండ మండల అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వద్దిపాడు, సంగాపురం గ్రామాల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు బాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాల గురించి వైఎస్సార్ సీపీ నాయకులు వివరించారు.

వీధి శునకాలతో జనం బెంబేలు

కంభం: పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీలైన కంభం, కందులాపురం, హజరత్‌గూడెం కలిసిపోయి ఉంటాయి. అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై రాత్రి పూట శునకాలు గుంపులుగా తిరుగుతూ వచ్చిపోయే వాహనదారులను వెంబడిస్తూ గాయపరుస్తున్నాయి. రైల్వేస్టేషన్, బస్టాండ్ నుంచి రాత్రి పూట ఆటోల్లో వెళ్తున్న వారిని వెంటాడుతున్నాయి. నిత్యం కంభం ప్రభుత్వ వైద్యశాలకు కుక్కకాటు బాధితులు వస్తున్నారని వైద్య సిబ్బంది సైతం చెబుతున్నారు. గతంలో కంభం పంచాయతీలో సుమారు 400 వరకు కుక్కలను పట్టించిన అధికారులు పక్క పంచాయతీలైన కందులాపురంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

బత్తాయి తోటల పునరుద్ధరణపై శిక్షణ

కురిచేడు: మండలంలోని దేకనకొండలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బత్తాయి తోటలు పునరుద్ధరణపై రైతులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. కేవీకే స్పెషలిస్ట్ టి.వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.సంపత్‌కుమార్‌లు రైతులకు శిక్షణ ఇచ్చారు. ఉద్యానవన శాఖ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ దేకనకొండలో బత్తాయి తోటలు ఎక్కువ ఉండటంతో గ్రామంలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. రైతులంతా రాయితీలను వినియోగించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి బి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ యూరియా ఔట్ రీచ్ ప్రోగ్రాంలో భాగంగా రైతులు అవసరానికి మించి యూరియా ఎక్కువ వాడటంతో నేలలు నిస్సారమై నువ్వు తెగుళ్లు ఎక్కువగా వచ్చి దిగుబడి తగ్గడంతో పాటు రైతు ఖర్చు పెరుగుతుందని తెలిపారు. సంప్రదాయ యూరియా ఎరువు బస్తా బదులు నానో యూరియా వాడాలని సూచించారు. నానో యూరియా, జీవన ఎరువులు వాడితే కలిగే ప్రయోజనాలు వివరించారు. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏదైనా పండ్లతోట సాగు చేయాలనుకునే రైతులు మొట్టమొదటిగా నీరు, మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని, వాటిలో వచ్చే ఫలితాల ఆధారంగా పంటలను ఎంచుకోవాలని సూచించారు. బత్తాయి మొక్కల ఎంపికలో తీసుకోవాల్సిన మెళకువలు వివరించారు. డ్రిప్ పద్ధతిలో నీరు అందజేయాలని సూచించారు. తోటల పునరుద్ధరణలో భాగంగా ముందుగా ఎండు కొమ్మలు, అవసరం లేని కొమ్మలు కత్తిరించి కత్తిరించిన కొమ్మ చివర్లో తెగులు సోకకుండా బోర్డో పేస్టు పూయాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు అనూరాధ పాల్గొన్నారు.